సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వసతిగృహాలు, పాఠశాలల్లో మెరుగైన సేవలు అందించాలి

స్థాయీ సంఘాల సమావేశంలో జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

స్థాయీ సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

మామిళ్లగూడెం, జూలై 18: వాన కాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను వేగవంతంగా చేపట్టాలని, అన్ని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల విద్యాలయాలు, పాఠశాలలో మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఖమ్మంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన స్థాయీ సంఘాల సమావేశంలో విద్య, వైద్యం, సంక్షేమ శాఖల పనితీరుపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వసతి గృహాలో విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో మెనూ కచ్చితంగా పాటించాలని సూచించారు. గురుకుల్లో బోధన ఉన్నతంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఎప్పటి కప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు. అనంతరం మిగిలిన మరో ఐదు సమావేశాలను వాయిదా వేశారు. జడ్పీ సీఈవో వినోద్, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, జడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన కోసం పట్టుదలతో కృషిచేయాలి

జిల్లా కేంద్ర గ్రంథాలయ సందర్శనలో కలెక్టర్ ఖాన్

అభ్యర్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 18: లక్ష్య సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. ఖమ్మంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని గురువారం తనిఖీ చేసిన ఆయన.. సందర్భంగా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ యువకులతో చర్చించారు. అక్కడి సమస్యలు, సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడూ శ్రమ పైనే దృష్టి పెట్టాలని సూచించారు. అప్పుడు కచ్చితంగా ఫలితం లభిస్తుందని అన్నారు. సిలబస్‌ను అనుసరించాలని, ఒకరికొకరు సహకరించుకోవాలని సూచించారు. చదువును బ్యాలెన్స్ చేసుకోవాలని, నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకెళ్లాలని సూచించారు. టాయిలెట్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎడతెరిపిలేని వాన..

పెనుబల్లి: కుప్పెనకుంట్లలో నిండిన తామరచెరువు

పెనుబల్లి, జూలై 18: గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. కుంటలు, చెరువులు, పొలాల్లోకి నీరు చేరింది. రైతులు నారు పోసి, నాట్లు వేసి, దమ్ములు చేస్తుండగా వర్షం కురవడం అదునుగా భావించి నాట్లకు మొగ్గు చూపారు. వీఎం బంజర బస్టాండ్ ప్రాంగణం, పురవీధులతోపాటు పలు గ్రామాల్లో రోడ్లపై నీరు పారాయి. ఇదేవిధంగా మరో రెండు రోజులు వర్షం కురిస్తే మండల వ్యాప్తంగా అన్ని చెరువులు నిండుకుండల్లా తలపిస్తాయి.

వేంసూరు మండలంలో..

వేంసూరు, జూలై 18: మండలంలో మంగళ వారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి చెరువులు, కుంటలు, పంట పొలాలు నిండాయి. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. దుద్దేపూడి, కందుకూరు గ్రామాల మధ్య తుంగత వారి కాలనీ వద్ద తమ్మిలేరువాగు వంతెనపై ప్రవహించడంతో వాహనదారులు, బాటసారులు ఇబ్బంది పడ్డారు.

రైతువేదికల్లో రుణమాఫీ సంబురాలు

కూసుమంచి రైతు వేదికలో మాట్లాడుతున్న ఎంపీ రఘురాంరెడ్డి

కూసుమంచి, జూలై 18 : రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని చేసిన కాంగ్రెస్ పార్టీ నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. కూసుమంచి రైతువేదికలో ఏర్పాటు చేసిన రుణమాఫీ సంబురాల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం నుంచి కూసుమంచి రైతువేదిక వద్దకు ట్రాక్టర్ నడిపారు. అక్కడ సీఎం రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రుణ మాఫీ కష్టతరమైనా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మాఫీ చేసిందన్నారు.

ఖమ్మం రూరల్, జూలై 18 : మండలంలోని పొన్నెకల్ రైతువేదికలో గురువారం సాయంత్రం జరిగిన పంట రుణమాఫీ సంబురాలలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రుణమాఫీకి సంబంధించి రూ.1లక్ష లోపు రుణాలు కలిగిన 1,609మంది ఉన్నట్లు వెల్లడించారు.

బోనకల్లు, జూలై 18 : మండలంలోని ఆరు క్లస్టర్లలో గల 18 రెవెన్యూ గ్రామాల్లో 3,844 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల రుణమాఫీ అయినట్లు ఏవో ఎ.సరిత తెలిపారు.

తిరుమలాయపాలెం, జూలై 18 : మండలంలోని దమ్మాయిగూడెంలో రైతులు, కాంగ్రెస్ శ్రేణులు రుణమాఫీ సంబురాలు చేసుకున్నారు. రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.

ఎర్రుపాలెం, జూలై 18 : మండలంలోని మీనవోలు రైతువేదికలో లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

సత్తుపల్లిటౌన్/వేంసూరు/కొణిజర్ల/కారేపల్లి/వైరా రూరల్, జూలై 18: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మెనిఫెస్టోలో రెండు లక్షల రుణమాఫీ ప్రకటించిన నేపథ్యంలో మొదటి విడతలో భాగంగా లక్ష లోపు రుణమాఫీపై సత్తుపల్లి, వేంసూరు, కొణిజర్ల రైతువేదికల్లో రైతులు గురువారం సంబురాలు నిర్వహించారు. తొలుత సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బంగారం తాకట్టు పెట్టి రుణాలు పొందిన వారికి రుణమాఫీ వర్తించచేలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని విన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటికి ప్రత్యేక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రేవంత్, భట్టి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

ఖమ్మం వ్యవసాయం, జూలై 18: రైతుల పంట రుణాలను మాఫీచేస్తున్నందుకు కృతజ్ఞతగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు.

మధిర, జూలై 18 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా 15,750 మంది రైతులకు రుణమాఫీ వర్తించినట్లు ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు తెలిపారు.

విద్యాశాఖలో జిల్లాస్థాయి బదిలీలు పూర్తి

బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 18: విద్యాశాఖలో పని చేస్తున్న జిల్లా స్థాయి సిబ్బందికి గురువారం కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీల ప్రక్రియను పూర్తిచేశారు. నాలుగేళ్ల సర్వీస్ పూర్తయిన వారు బదిలీలకు అర్హులు. కాగా, 40 శాతం సిబ్బందిని మాత్రమే బదిలీలకు ఎంపిక చేశారు. ఆ మేరకు సీనియార్టీని జాబితా రూపొందించారు. నూతన కలెక్టరేట్‌లోని డీఈవో కార్యాలయంలో డీఈవో సోమశేఖరశర్మ జిల్లాస్థాయిలోని మూడు విభాగాల సిబ్బందికి ప్రాధాన్యాల ఆధారంగా స్థానాలు కేటాయించారు. జూనియర్ అసిస్టెంట్లలో 19 మందికి, రికార్డు అసిస్టెంట్లలో 8 మందికి, ఆఫీస్ సబార్డినేట్లలో 15 మందికి కౌన్సెలింగ్ విధానంలో ట్రాన్స్‌ఫర్ ప్రక్రియ నిర్వహించారు. సూపరిండెంట్ శ్రీధర్‌బాబు, సెక్షన్ పర్యవేక్షకుడు దేవేందర్, ఎన్.శ్రీనివాసరావు, ఉద్యోగ సంఘం నాయకులు జీఎస్ ప్రసాద్, యూసుఫ్ అహ్మద్, నగేశ్, కే.మాధవరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వీవీ పాలెంలో 'రేతు నేస్తం' సంబురాలు

సీఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రైతు కుతుంబాక సీతారాం

రఘునాథపాలెం, జూలై 18: 'రైతు నేస్తం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని వీ వెంకటాయపాలెంలో రైతువేదికలో రుణమాఫీ సంబురాలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. వీ వెంకటాయపాలెం రైతు కుతాంబాక సీతారాంతో మాట్లాడారు. రుణమాఫీ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నట్లు సదరు రైతు సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. ఈ వీసీలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, డీఈవో విజయనిర్మల, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు రావూరి సైదుబాబు, రావెళ్ల శ్రీను, హనుమంతరావు, నల్లమల వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, ఏడీఏ శ్రీనివాసరావు, ఏఈ ఇంటూరి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొణిజర్ల, జూలై 18: స్థానిక గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల (లక్ష్య ఇంజినీరింగ్ కళాశాల ఖమ్మం)లో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఖమ్మం రీజినల్ ఆర్‌సీఎంవో నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ శ్రీవాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9491063083, 9640947467 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు వితరణ

కొణిజర్ల, జూలై 18: మండలంలోని తనికెళ్ల ఎంపీపీఎస్, బస్వాపురం ఎంపీపీఎస్, లింగపాలెం ఎంపీపీఎస్, చిన్నమునగాల ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఆశాజ్యోతి ఫౌండేషన్ (యూఎస్‌ఏ) సహకారంతో సంస్థ ఇండియా డైరెక్టర్ గంటా నందకుమార్ ద్వారా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్‌లను అందజేశారు.

బోనకల్లు/మధిర రూరల్, జూలై 18 : మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ మోటమర్రి పాఠశాల, మధిర పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎన్‌ఆర్‌ఐ ఆశాజ్యోతి ఫౌండేషన్ బోజడ్ల అప్పారావు కుటుంబ సభ్యుల సహకారంతో డైరెక్టర్ నందకుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలను గురువారం అందజేశారు.

పూర్వ ప్రాథమిక విద్యకు అంగన్‌వాడీ కేంద్రమే ప్రధానం

పెనుబల్లి, జూలై 18: అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతన జాతీయ విద్యా విధానం పూర్వ ప్రాథమిక విద్యకు అంగన్‌వాడీ కేంద్రాలే ప్రధానమని ట్రైనర్ సుజాత అన్నారు. కల్లూరు అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో లంకపల్లి, పెనుబల్లి సెక్టార్ల అంగన్‌వాడీ టీచర్లకు 7వ బ్యాచ్‌కు గురువారం కల్లూరులో శిక్షణ నిర్వహించారు. ట్రైనర్ సుజాత మాట్లాడుతూ చిన్నపిల్లలకు పోషణక ఆహారంతో పాటు విద్య కూడా ప్రామాణికంగా ఉండాలన్నారు. అంగన్‌వాడీలు పిల్లలు, తల్లులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో, ఇప్పుడు విద్యతో పాటు మెరుగైన ప్రామాణ్యతను అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భవానీ, టీచర్లు పాల్గొన్నారు.

'లక్షే - లక్ష్యం' విజేతలకు 20న బహుమతులు

ఖమ్మం, జూలై 18: 'లక్షే – లక్ష్యం' కార్యక్రమంలో భాగంగా నిర్దేశిత రూట్లలో ఈ నెల 1 నుంచి 16 వరకూ డీలక్స్ బస్సుల్లో రాకపోకలు సాగించిన మహిళా ప్రయాణికుల ఎంపిక కార్యక్రమాన్ని గురువారం నిర్వహించినట్లు ఆర్టీసీ ఖమ్మం ఆర్‌ఎం సరిరామ్ తెలిపారు. ఖమ్మం పాత బస్టాండ్‌లో చేపట్టిన ఈ కార్యక్రమంలో లక్కీ డిప్ ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజేతలకు ఈ నెల 20 ఖమ్మం నూతన బస్టాండ్ ఆవరణలో బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కేఎంసీ మేయర్

ఖమ్మం, జూలై 18: నగరంలోని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. కేఎంసీ కమిషనర్ అభిషేక్‌తో కలిసి నగరంలోని 58వ డివిజన్‌లో పర్యటించిన ఆమె.. ఆయా ప్రాంతాల్లో స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సహాయ కమిషనర్ సంపత్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పుష్పాలతో బాబాకు అర్చనలు, అభిషేకాలు

ఖమ్మం, జూలై 18: ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వరప్రధాత షిర్డీసాయి మందిరంలో నిర్వహిస్తున్న గురుపౌర్ణమి వేడుకలు గురువారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఉదయం వివిధ రకాల పుష్పాలతో బాబాను అలంకరించి అర్చనలు, అభిషేకాలు చేశారు. తొలుత బాబాకు ఊరేగింపు నిర్వహించారు. మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

విదేశీ విద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, జూలై 18: ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి కలిగిన జిల్లాలోని క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థులు 'ముఖ్యమంత్రి విదేశీ విద్య' పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 7లోపు ఈపాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం ఐడీవోసీలోని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

బీఏఎస్ మిగులు సీట్లకు దరఖాస్తులు

మామిళ్లగూడెం, జూలై 18: జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అమలుచేస్తున్న బెస్ట్ అవైలబుల్ పథకంలో మిగిలిన సీట్లకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఓ ప్రకటనలో సూచించారు. వివిధ తరగతులకు సంబంధించి ఆయా పాఠశాలల్లో పలు సీట్లు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు ఐడీవోసీలోని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

రఘునాథపాలెం, జూలై 18: అంబులెన్స్‌లో ఓ గర్భిణి ఓ శిశువుకు జన్మనిచ్చింది. మండలంలోని చిమ్మపూడి గ్రామానికి చెందిన గర్భిణి తోటపల్లి అనూషకు బుధవారం అర్ధరాత్రి నొప్పులు మొదలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి ఫోన్ చేశారు. వెంటనే చిమ్మపూడికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది.. గర్భిణిని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే నొప్పులు ఎక్కువయ్యాయి. మరోవైపు భారీ వర్షం కురుస్తోంది. దీంతో అంబులెన్స్ వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి సిబ్బంది, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ తుమ్మ జగదీశ్ కలిసి సదరు గర్భిణికి సాధారణ ప్రసవం చేశారు. అనూష మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నట్లు 108 ఎగ్జిక్యూటివ్ మేనేజర్ దుర్గాప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ గురువారం తెలిపారు. బిడ్డను జిల్లా మాతాశిశు ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. ఆశా కార్యకర్త శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **తుమ్మలపల్లి లక్ష్మణ్**, S/o : **సత్యనారాయణ, వయస్సు** : 35 సం||లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : ఇ.నెం. 5-83, స్టేజి పినపాక గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా కూసుమంచి సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ సబ్ రిజిష్టారు కూసుమంచి, రఘునాథపాలెం మండలం, వి.వెంకటాయపాలెం గ్రామ పంచాయితి పరిధిలో, వి.వెంకటాయపాలెం రెవిన్యూ గ్రామ సర్వే నెం. 252, 252/అ2, 252/అ3 మిం.లే. ప్లాటు నెం. 118పార్ట్ విస్తీర్ణము చ||గ|| 127-44 = 106-55 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 4476/2022** గల స్థిరాస్తి నివేశన ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 118 పార్ట్, **పడమర** : 30'-0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరము** : 30'-0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : ఇతరుల భూమి.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

పురోగతిలో ఉన్న ప్రాజెక్టుల పనులను..

వేగంగా పూర్తిచేయాలి : కలెక్టర్

కలెక్టర్‌తో సమావేశమైన ఎంపీలు రేణుకాచౌదరి, రఘురాంరెడ్డి

మామిళ్లగూడెం, జూలై 18: జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. వివిధ ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆయా శాఖల అధికారులతో ఐడీవోసీలో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. నేషనల్ హైవేస్ ప్రాజెక్టుల భూ సేకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ధంసలాపురం వద్ద ఎంట్రీ, ఎగ్జిట్‌కి కావాల్సిన భూ సేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ప్రాజెక్టుల వారీగా చేయాల్సిన భూసేకరణ, పూర్తి చేసినవి, ఇంకా చేయాల్సినవి, కోర్టు కేసుల్లో ఉన్నవి వంటి నివేదికలు సమర్పించాలని సూచించారు. సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కాల్వ మిగులు భూ సేకరణపై దృష్టి పెట్టాలన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల సముదాయం, ఇంటర్నేషనల్ పాఠశాలల ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో 100 బెడ్ల ఆసుపత్రికి, ఐటీఐ, స్వామినాథన్ పాఠశాల తదితర వాటికి స్థల సేకరణ చేయాలన్నారు. శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్‌డీసీ రాజేశ్వరి, ఆర్డీవోలు గణేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలి

మామిళ్లగూడెం, జూలై 18: జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి సూచించారు. ఖమ్మం ఐడీవోసీలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో వారు గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలకు ప్రాధాన్యమిచ్చి ముందుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచి వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో తాము చర్యలు తీసుకుంటామన్నారు. సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారే ఆదినారాయణ పాల్గొన్నారు.

pnb పంజాబ్ నేషనల్ బ్యాంక్
సర్కిల్ శాస్త్ర, సర్కిల్ ఆఫీస్ – సికింద్రాబాద్
రెండవ అంతస్తు, మహర్షి హౌస్, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
(ఫోన్ నెం. 040-23147032, 23147052) (ఇ-మెయిల్: CS8313@PNB.CO.IN)
సవరణ
23.06.2024న ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (హైదరాబాద్ ఎడిషన్) మరియు నమస్తే తెలంగాణ (ఖమ్మం ఎడిషన్) వార్తాపత్రికలలో ప్రచురించబడిన SARFAESI వేలం ప్రకటనను చూడండి, సంబంధిత రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా బయనేని శ్రీధర్ అకౌంట్‌లో నమస్తే తెలంగాణ దినపత్రికలో ఐటం నెం.2 మరియు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో ఐటం నెం.3లో బయానా మొత్తాన్ని రూ.18,000/-లకు బదులుగా రూ.1,80,000/- అని చదువుకోగలరు.
తేది: 18.07.2024 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ పంజాబ్ నేషనల్ బ్యాంక్

రాయల చంద్రశేఖర్ మృతికి పలువురి నివాళి

ఖమ్మం, జూలై 18: సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, కేంద్ర కమిటీ సభ్యుడు రాయల చంద్రశేఖర్ అకాల మరణం పట్ల ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.

ఖమ్మం కమాన్‌బజార్ జూలై 18: సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కేంద్ర కమిటీ సభ్యుడు రాయల చంద్రశేఖర్ మృతికి పలు పార్టీల నేతలు సంతాపం తెలిపారు. ఈ మేరకు ఖమ్మంలోని ఎంఎల్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఉన్న ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు పోటు రంగారావు, పీ.సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, తదితరులు ఉన్నారు. కాగా రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా చంద్రశేఖర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

తిరుమలాయపాలెం, జూలై 18 : మండలంలోని పిండిప్రోలుకు చెందిన సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ నాయకుడు రాయల చంద్రశేఖర్ మృతి పట్ల బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు ఫోన్లో వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దు

మధిర, జూలై 18: యువత డ్రగ్స్‌కు బానిస కావొద్దని సీఐ మధు, పట్టణ ఎస్సై సంధ్య సూచించారు. ఖమ్మం సీపీ ఆదేశానుసారం గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు.

అన్నపై గొడ్డలితో తమ్ముడు దాడి

కూసుమంచి, జూలై 18: భూ వివాదం నేపథ్యంలో గొడ్డలితో అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటన గట్టుసింగారంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రేపాకుల శ్రీను ఆయన సోదరుడు మాధవ్ మధ్య భూ తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గురువారం మాటామాటా పెరిగి అన్న శ్రీనుపై తమ్ముడు గొడ్డలితో దాడి చేయగా తీవ్రగాయాలయ్యాయి. కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్షయవ్యాధిపై అవగాహన

క్షయవ్యాధిగ్రస్తులకు సూచనలు చేస్తున్న వైద్యులు

మధిర, జూలై 18 : క్షయవ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, లక్షణాలు కలిగి ఉంటే తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి పృథ్వీ, టీబీ విభాగ పర్యవేక్షకులు సందీప్ కోరారు. గురువారం పట్టణంలోని ఎస్సీకాలనీలో క్షయవ్యాధితో బాధపడుతున్న వారిని పరిశీలించి తగిన వైద్యసూచనలు చేశారు. అలాగే వ్యాధిగ్రస్తులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలకు వారానికి మించిన దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, సాయంత్రం జ్వరం రావడం ఇలాంటి లక్షణాలతో ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించి పరీక్షలు చేయించుకోవాని సూచించారు. అనంతరం మండలంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం(నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రాం) కింద అందిస్తున్న సేవలు గురించి డాక్టర్లకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ జాహ్నవి, ఏఎన్‌ఎం విజయకుమారి, హెల్త్‌అసిస్టెంట్ శ్రీను, ఆశాకార్యకర్తలు సమీన, ప్రశాంతి, రజిని పాల్గొన్నారు.

పులి అడుగుల కలకలం..

కూసుమంచి, జూలై 18: మండలంలోని మునిగేపల్లిలో రామా శ్రీను వ్యవసాయ భూమిలో కనిపించిన కాలి అడుగులను పులివేనని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దానిపై పంచాయతీ కార్యదర్శి నరేశ్ వాటిని పారెస్టు అధికారులకు పంపారు. పులి అడుగులా, కాదా అని అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

శంకర్ మృతికి సంతాపం

ఖమ్మం రూరల్, జూలై 18 : మండల పరిధిలోని తీర్థాల గ్రామానికి చెందిన జాటోత్ శంకర్ మృతి పట్ల బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శంకర్ మృతి వార్త తెలుసుకున్న ఆయన గురువారం తీర్థాల గ్రామానికి వెళ్లి శంకర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేగ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాచర్ల శ్రీనును పరామర్శించారు.

మానవాళి మనుగడకు పచ్చదనమే ఆధారం

మాధుకాన్ షుగర్ ఫ్యాక్టరీలో మొక్కలు నాటుతున్న చైర్మన్ నామా కృష్ణయ్య

కూసుమంచి(నేలకొండపల్లి), జూన్ 18 : రోజు రోజుకూ పెరుగుతున్న వాతావరణ కాలుష్యంతో మనుషుల జీవితాలకు ఎన్నో ఇబ్బందులు వస్తాయని, వాటి నివారణకు పచ్చదనమే సరైన మార్గమని, దానితో అందరూ ఆరోగ్యాలు బాగుంటాయని మధుకాన్ షుగర్ చైర్మన్ నామా కృష్ణయ్య అన్నారు. గురువారం నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలో మధుకాన్ షుగర్స్‌లో హరిత హారంలో భాగంగా మొక్కలు నాటారు.

ఐఐటీ ర్యాంకర్‌కు సన్మానం

రఘునాథపాలెం, జూలై 18: మండలంలోని కోయచలక గ్రామానికి చెందిన మేళ్లచెరువు మణితేజ అనే విద్యార్థి ఐఐటీలో ర్యాంక్ సాంధించినందుకు గానూ గ్రామస్తులు అతడిని గురువారం సన్మానించారు.

ఇసుక లారీ పట్టివేత

మధిర, జూలై 18: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీని పోలీసులు గురువారం పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల నుంచి ఖమ్మం అక్రమంగా వెళ్తున్న ఇసుక లారీని వైఎస్‌ఆర్ సెంటర్ వద్ద పట్టణ ఎస్సై సంధ్య తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. కంచికచర్ల నుంచి ఖమ్మానికి అక్రమంగా తరలిస్తున్న ఎస్‌కే.మొహమ్మద్‌ఫకీర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-AII

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS04UA6858 TATA LPT3118 BS3- 2015
Cell:9959445835
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616